بِسۡمِ اللّٰہِ الرَّحۡمٰنِ الرَّحِیۡمِ    نَحۡمَدُہٗ وَنُصَلِّیۡ عَلٰی رَسُوۡلِہِ الۡکَرِیۡمِ    وَعَلٰی عَبۡدِہِ الۡمَسِیۡحِ الۡمَوۡعُوۡدِ

**Summary of Friday Sermon Hazrat Khalifatul Masih V 18.10.2024 (Telugu)**

## మస్జిద్ ఫజల్ శంకుస్థాపనకు ఒక శతాబ్ది పూర్తి అయిన సందర్భంగా
## మస్జిద్ ఫజల్ చరిత్ర సంక్షిప్త ప్రస్తావన

హజ్రత్ అమీరుల్ మోమినీన్ ఖలీఫతుల్ మసీహిల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ 18.10. 2024 తేదీన – మస్జిద్ ముబారక్ ఇస్లామాబాద్, టిల్‌ఫోర్డ్, లండన్, ఇంగ్లాండ్‌లో ప్రసంగించిన ఖుత్బా జుమా సారాంశము

أَشۡهَدُ أَنۡ لَّا إِلٰهَ إِلَّا اللّٰهُ وَحۡدَهٗ لَا شَرِيۡكَ لَهٗ وَأَشۡهَدُ أَنَّ مُحَمَّدًا عَبۡدُهٗ وَرَسُوۡلُهٗ أَمَّا بَعۡدُ فَأَعُوۡذُ بِاللّٰهِ مِنَ الشَّيۡطٰنِ الرَّجِيۡمِ۔
بِسۡمِ اللّٰهِ الرَّحۡمٰنِ الرَّحِيۡمِ۔ اَلۡحَمۡدُ لِلّٰهِ رَبِّ الۡعٰلَمِيۡنَ۔ الرَّحۡمٰنِ الرَّحِيۡمِ۔ مٰلِكِ يَوۡمِ الدِّيۡنِ۔ اِيَّاكَ نَعۡبُدُ وَاِيَّاكَ
نَسۡتَعِيۡنُ۔ اِهۡدِنَا الصِّرَاطَ الۡمُسۡتَقِيۡمَ۔ صِرَاطَ الَّذِيۡنَ اَنۡعَمۡتَ عَلَيۡهِمۡ غَيۡرِ الۡمَغۡضُوۡبِ عَلَيۡهِمۡ وَلَا الضَّآلِّيۡنَ۔

తషహ్హుద్, తఅవ్వుజ్, సూర ఫాతిహా పఠనానంతరం హుజూరె అన్వర్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ ఇట్లు ఉపదేశించారు. మస్జిద్ ఫజల్‌కు వంద సవంత్సరాలు పూర్తి అయిన సందర్భంన ఇంగ్లాండ్ జమాఅత్ ఒక వేడుకను నిర్వహిస్తుంది, ఇందులో బయటి అతిథులు, పొరుగువారు మొదలగు ఆహ్వానించబడ్డారు. క్రైస్తవ కోటలో నిర్మించబడిన అహ్మదియ్య జమాఅత్ మొదటి మస్జిద్ కావడంతో మస్జిద్ ఫజల్‌కు ఒక చారిత్రక స్థాయి గలదు. అనంతరం ఇక్కడి నుండే ఇస్లాం నిజమైన బోధన, ప్రచారం ప్రజలలో విస్తృతంగా వ్యాపించడం మొదలైనది.

అహ్మదియ్య జమాఅత్ ఆంగ్లేయులు స్వయంగా నాటిన మొక్క అని నేడు మా వ్యతిరేకులు వ్యాఖ్యానిస్తారు. కాని ఆశ్చర్యమేమనగా ఈ స్వయంకృత మొక్క ద్వారనే పశ్చిమంలో ఉంటున్న వారి బలహీనతలు వారి దేశాలలో బహిర్గతపరచి ఇస్లాం అందమైన ప్రచారం చేయబడుతుంది.

మస్జిద్ ఫజల్ నిర్మించక ముందు వోకింగ్ (ప్రాంతం) లో ఒక మస్జిద్ నిర్మించబడెను, లాహోర్‌లో ఓరియంటల్ కళాశాల ప్రిన్సిపాల్ పదవిలో విశ్రాంతి పొందిన తర్వాత తిరిగి ఇంగ్లాండ్‌కు వచ్చిన ప్రముఖ వ్యాఖ్యాత (Orientalist) డబ్ల్యూ లైట్నర్ 1889వ సం॥లో ఈ మస్జిద్ నిర్మాణం చేయించిరి. ఇచట మరో విచిత్ర విషయమేమనగా 1889వ సం॥లోనే అహ్మదియ్య జమాఅత్ స్థాపించబడెను. 1889వ సం॥లోనే ఈ ఆచార్య (ప్రొఫెసర్) మృతి చెందారు. ఇలా ఈ మస్జిద్‌కు తాళం పడింది, ఈ మస్జిద్‌ను చూసుకునే నాదుడెవడు లేకుండెను. అనంతరం హజ్రత్ ఖలీఫతుల్ మసీహిల్ అవ్వల్ (రజి) హయాంలో ఖ్వాజా కమాలుద్దీన్ గారు ఇక్కడకు వచ్చి, దీనిని తెరిపించుటకు వారు ప్రయత్నించి సఫలమైరి. వారు హజ్రత్ ఖలీఫతుల్ మసీహిల్ అవ్వల్ (రజి) కు ఇట్లు వ్రాసిరి. ఇప్పుడు ఈ మస్జిద్ కొరకు ఒక సంస్థ (Trust) ఏర్పాటు చేయనైనది, నన్ను దానికి పర్యవేక్షకునిగా నియమించారు, మరల ఇందులో ప్రార్థన ప్రారంభమైనది. ఈ మస్జిద్ తెరిచినప్పుడు ఖ్వాజా గారి వెంట హజ్రత్ చౌధ్రీ ముహమ్మద్ జఫ్రుల్లాహ్ ఖాన్ గారు (రజి) కూడ వెళ్లి, అదనపు నమాజులు సలిపి చాలా దుఆలు చేసిరి.

అనంతరం కొంత కాలానికి హజ్రత్ ముస్లిహ్ మౌఊద్ (రజి) ముబల్లిఘీన్లకు పిలుపునిచ్చారు, నిధులు లేకున్నా చౌధ్రీ ఫతహ్ ముహమ్మద్ సియాల్ (రజి) ఇక్కడికి పంపబడిరి. ఖ్వాజా గారితో కలిసి

వారిక్కడ పని చేశారు. మరల హజ్రత్ ఖలీఫతుల్ మసీహిల్ అవ్వల్ (రజి) పరమపదించిన తర్వాత ఖ్వాజా గారు ద్వితీయ ఖలీఫా బైఅత్ చేయలేదు. అందుకే చౌధ్రీ ఫతహ్ ముహమ్మద్ సియాల్ (రజి) వారిని వదిలి పెట్టి వేరే ప్రాంతానికి వెళ్లిపోయిరి. ఇది వోకింగ్ మస్జిద్. కాని మస్జిద్ ఫజల్ మాత్రం ఒక ముస్లిం వర్గం లేదా జమాఅత్ తరపున నిర్మించిన మొదటి మస్జిద్. నేడు నిస్సందేహంగా ఇంగ్లాండ్‌లో కూడ, లండన్‌లో కూడ మరియు పశ్చిమ దేశాలలో కూడ ముస్లింల అనేక మస్జిదులున్నాయి. కాని లండన్‌లో ముస్లింల ప్రపథమ మస్జిద్ అనే సత్కారం మస్జిద్ ఫజల్‌కే దక్కింది.

అహ్మదియ్య జమాఅత్ విశిష్టత ఏమనగా దీని మస్జిదులు జమాఅత్ ప్రజల చందాలు, త్యాగాలతో నిర్మించబడతాయి. ఇప్పుడైతే ఇంగ్లాండ్‌లోనే జమాఅత్ మస్జిదులు డజన్ల కొద్ది నిర్మించబడ్డాయి. కావున నేడు నేను మస్జిద్ ఫజల్ గురించి కొన్ని విషయాలు ప్రస్తావించదలచితిని.

పశ్చిమ (దేశాల)లో ఇస్లాం వ్యాపించుట గురించి హజ్రత్ మసీహ్ మౌఊద్ అలైహిస్సలాం చాలా వివరంగా తెలిపారు, మన ప్రచార కార్యక్రమాలకు ఇదే మూలం. ఒక చోట వారు (అ) ఇట్లనిరి. పడమర నుండి సూర్యోదయం అగుటకు భావమేమనగా ఈ పశ్చిమ దేశాలు సుదీర్ఘ కాలం నుండి అంధాకారం, అవిశ్వాసం, దుర్మార్గంలో పడి ఉన్నందున సత్య సూర్యునితో ఇప్పుడివి ప్రకాశింప జేయబడును.

తమ ఒక దివ్యస్వప్నంను వివరిస్తు వారు అలైహిస్సలాం ఇట్లనిరి. నేనిట్లు తిలకించితిని. నేను లండన్ నగరంలో ఒక వేదికపై నిలబడి ఉన్నాను, ఆంగ్ల భాషలో అద్భుత నిదర్శనాలతో అనర్గలంగా ఇస్లాం సత్యాన్ని వివరిస్తున్నాను. దాని తర్వాత నేను చాలా పక్షులను పట్టుకున్నాను. అవి చిన్న చిన్న చెట్లలపై కూర్చొని ఉండెను, వాటి రంగు తెల్లగా ఉండెను. నేను భావించిన దీని వివరణ ఏమనగా నేను కాకున్నను నా రచనలు వారిలో వ్యాపించును, సత్యమూర్తులైన అనేక ఆంగ్లేయులు సత్యాన్ని స్వీకరింతురు.

చౌధ్రీ ఫతహ్ ముహమ్మద్ సియాల్ గారు (రజి) అధికారికంగా ఇంగ్లాండ్ ప్రపథమ ముబల్లిఘ్. అల్లాహ్ తఆలా వారికిక్కడ మొదటి ఫలం కూడ అందించెను, మిస్టర్ కోరియో మోదటి అహ్మదీగా మారిరి. వారి తర్వాత సుమారు ఒక డజన్ వరకు సభ్యులు అహ్మదియ్యా జమాఅత్‌లో ప్రవేశించారు. అనంతరం హజ్రత్ ముస్లిహ్ మౌఊద్ (రజి) మరల సియాల్ (రజి)ను తిరిగి (భారత్‌కు) పిలిపించుకొనిరి. ఖాజీ అబ్దుల్లాహ్ (రజి) గారు ముబల్లిఘ్‌గా ఇక్కడికి పంపబడిరి. వీరు కూడ అనుచరులే, మొదటి ప్రపంచ యుద్ధ (కాలం) లో వారిక్కడ సేవలందించిరి. వారి కాలంలో ఒక ఇల్లు కూడ అద్దెకు తీసుకోబడెను. 1917వ సం॥ నుండి 1920వ సం॥ వరకు హజ్రత్ ముఫ్తి ముహమ్మద్ సాదిఖ్ గారు (రజి) కూడ ఇక్కడ ముబల్లిఘ్‌గా సేవలందించారు. 1919వ సం॥లో చౌధ్రీ ఫతహ్ ముహమ్మద్ సియాల్ గారు (రజి) రెండవసారి మరియు అబ్దుర్రహీమ్ నయ్యర్ గారు (రజి) ముబల్లిఘ్‌గా ఇక్కడికి పంపబడిరి, వారు నిస్వార్థంగా సేవలందించిరి. హజ్రత్ ముస్లిహ్ మౌఊద్ (రజి) 1920వ సం॥లో మస్జిద్ నిర్మించుటకు స్థలం కొనుగోలు చేయాలని చౌధ్రీ ఫతహ్ ముహమ్మద్ సియాల్ (రజి) గారిని ఆదేశించిరి. ఫలితంగా రెండు వేల రెండు వందల కంటే అధిక నగదుతో పట్నీ ప్రాంతంతో ఈ స్థలం కొనుగోలు చేయబడెను.

హజ్రత్ ముస్లిహ్ మౌఊద్ (రజి) కు ఈ సమాచారం అందినప్పుడు వారు రజియల్లాహు అన్హు డల్‌హౌజీలో ఉండిరి. అక్కడ ఒక పెద్ద వేడుక (Function) నిర్వహించి, మస్జిద్ పేరు మస్జిద్ ఫజ్ల్ అని నామకరణం చేసిరి. అనంతరం ఈ మస్జిద్ నిర్మాణం కొరకు చందాలకు పిలుపునిచ్చిరి. 1924వ సం॥లో వేంబ్లే సర్వ ధర్మ సమ్మేళనంలో ఇస్లాం బోధనలను ప్రసంగించడానికి అబ్దుర్రహీమ్ నయ్యర్ (రజి) గారిని ఆహ్వానించబడెను, వారు ఖాదియాన్‌కు సమాచారం పంపిరి. హజ్రత్ ముస్లిహ్ మౌఊద్ (రజి) దీనిని ఆమోదిస్తూ ఇస్లాం విశిష్టతలను వివరించడానికి ఒక పుస్తకం వ్రాశారు. అది "అహ్మదియ్యత్ యాని హఖీఖీ ఇస్లాం" పేరుతో ముద్రించబడెను.

ఈ సమావేశం (Conference) లో హజ్రత్ ముస్లిహ్ మౌఊద్ (రజి) స్వయంగా పాల్గొనాలని నిర్ణయించబడెను. కావున హజ్రత్ ముస్లిహ్ మౌఊద్ (రజి) దమిష్క్, ఈజిప్ట్ నుండి వెళ్తూ, ఇటలీ, స్విట్జర్ ల్యాండ్, ఫ్రాన్స్ మార్గాన 1924 ఆగస్టు 22వ తేదీన ఇంగ్లాండ్ చేరుకున్నారు. ఇక్కడ సేంట్‌పాల్ చర్చి ఎదుట నిలబడి వారు (రజి) ఇస్లాం విజయం కొరకు దుఆ చేసిన తర్వాత వారు (రజి) నగరంలో ప్రవేశించిరి. వారు (రజి) నివాసం గురించి ఇక్కడ పత్రికలలో వివిధ కారణాల వలన చాలా కవరేజ్ లభించినది.

మస్జిద్ నిర్మాణం కొరకు మొదటి దశలో నగదు అవసరముండెను. అదెట్ల సాధ్యమైనదనగా యుద్ధం ముగిసిన తర్వాత ఒక సమయంలో పౌండ్ ధర పడిపోవడం మొదలయ్యెను. ఆ సందర్భంన అనగా 1920వ సం॥లో హుజూర్ (రజి) ఆదేశం మేరకు మొదట 30 వేలు తర్వాత ఒక లక్ష రూపాయలు సమకూర్చుటకు పిలుపు ఇవ్వబడెను. జమాఅత్ సభ్యులు ఈ పిలుపునకు శక్తినిమించి సమాధానమిచ్చిరి. బ్యాంక్ ఆఫ్ ఇండియా ద్వారా ఈ నగదు ఇంగ్లాండ్ పంపబడెను. ఈ నగదుతో 3468 పౌండ్లు కొనుగోలు చేయబడెను.

1924 అక్టోబర్ 19వ తేదీన మస్జిద్‌కు శంకుస్థాపన చేయబడెను.

ఈ వేడుకలో పాల్గొనడానికి పార్లమెంట్ సభ్యులు, నాయకులు, రాజకీయవేత్తలు, దౌత్యవేత్తలు వంటి అనేక మందికి ఆహ్వాన పత్రాలు పంపబడెను. పరిమిత సమయం ఉన్నందున అతి కొద్ది మంది వస్తారని భావించబడెను. కాని ఈ వేడుకలో పెద్ద సంఖ్యలో అతిథులు పాల్గొనిరి. వివిధ దేశాల ప్రతినిధులు కూడ ఈ వేడుకలో పాల్గొనిరి, వేడుక చాలా విజయవంతమైనది. శంకుస్థాపన వేడుక ఆరంభంలో హజ్రత్ హాఫిజ్ రౌషన్ అలీ (రజి) గారు పవిత్ర ఖుర్‌ఆన్ పఠించిరి. అనంతరం హజ్రత్ ఖలీఫతుల్ మసీహిస్సాని (రజి) ప్రసంగించిరి.

హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ (రజి) ఇట్లనిరి. దేవుణ్ణి ప్రార్థించే ప్రతి వ్యక్తి కొరకు ఇస్లామీ మస్జిదుల తలుపు తెరిచే ఉంటుందని పవిత్ర ఖుర్‌ఆన్ ఆదేశం, దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఆచరణతో రుజువగుతుంది. ఇస్లామీ మస్జిదులు విభిన్న మతాల ప్రజలను ఏకాభిప్రాయానికి తీసుకరావడానికి కేంద్ర బిందువుగా ఉంటాయి. ఇవే భావనాలతో మేము అనగా అహ్మదియ్య జమాఅత్ మస్జిద్ నిర్మాణం కొరకు సంకల్పించాము. ఇంకా ఇట్లనిరి. శంకుస్థాపన చేసేకంటే ముందు దేవుని ప్రార్థన కొరకే మస్జిద్ నిర్మించబడుతుందని నేను ప్రకటించదలచితిని.

శంకుస్థాపన తర్వాత రెండు సంవత్సరాలకు ఈ మస్జిద్ ప్రారంభోత్సవం జరిగెను. ప్రారంభించుటకు రాజకుమారుడు ఫైసల్ వచ్చేదుండెను. వెళ్ళాలని వారితో వారి తండ్రి చెప్పి ఉండిరి, కాని ముస్లింల ప్రతిస్పందనల వలన రాజు గారు వారిని ఆపిరి. కావున షేఖ్ అబ్దుల్ ఖాదిర్ గారు దానిని ప్రారంభించిరి. వారు చాలా స్పష్టమైన పదాలలో ఇట్లు చెప్పిరి. నేను అహ్మదీని కాను. కాని మేము ఇస్లాంకు సేవ చేయాలని భావిస్తున్నాము. అందుకే విభేదాలను లెక్క చేయకుండా ఒకరు మరొకరికి సహాయం చేసుకోవలెను. షేఖ్ అబ్దుల్ ఖాదిర్ గారి విశాల మనస్సుకు ఇది నిదర్శనం. అల్లాహ్ తఆలా వారికి కూడ దీని ప్రతిఫలమందించుగాక!

నేను ఇప్పుడు మస్జిద్ ఫజ్ల్ సంక్షిప్త చరిత్రను ఇప్పుడు ప్రస్తావించాను. పశ్చిమ (దేశాల)లో ఇస్లాం ప్రచారం జరగాలనేదే ఈ మస్జిద్ నిర్మాణ ఉద్దేశమై ఉండెను.

వంద సంవత్సరాలు పూర్తి అయినందున మనం వేడుకను నిర్వహించుకుంటున్నాం. కాని ఇదేదో ప్రాపంచిక వేడుక కాదు. అల్లాహ్ తఆలా ప్రార్థన కొరకు సమావేశమయ్యే స్థలం ఈ మస్జిద్. ఇక్కడ అల్లాహ్ తఆలాను ప్రార్థించవలెను, పరస్పరం హక్కులను చెల్లించవలెను, తమ ఆధ్యాత్మికతను సంస్కరించుకోండి, తమ ప్రవర్తనలను గొప్ప స్థాయికి చేర్చుకోండి.

అల్లాహ్ తఆలా ప్రార్థన హక్కును చెల్లించువారమగుటకు నేడు మనం ప్రయత్నించవలెను. అల్లాహ్ తఆలా ఆదేశాలను పాటించు వారం కావలెను, అతని ప్రాణుల హక్కును చెల్లించువారం కూడ కావలెను. ఇలా జరిగినప్పుడే మనం ఈ ప్రపంచంను శాంతి నిలయంగా మార్చగలం. ఇందుకు అల్లాహ్ తఆలా మనందరిని అనుగ్రహించుగాక! ఆమీన్.

اَلْحَمْدُ لِلّٰہِ نَحْمَدُہٗ وَنَسْتَعِیْنُہٗ وَنَسْتَغْفِرُہٗ وَنُؤْمِنُ بِہٖ وَنَتَوَکَّلُ عَلَیْہِ ۔ وَنَعُوْذُ بِاللّٰہِ مِنْ شُرُوْرِ اَنْفُسِنَا وَمِنْ سَیِّئَاتِ
اَعْمَالِنَا ۔ مَنْ یَّھْدِہِ اللّٰہُ فَلَا مُضِلَّ لَہٗ وَمَنْ یُّضْلِلْہُ فَلَا ھَادِیَ لَہٗ ۔ وَنَشْھَدُ اَنْ لَّآ اِلٰہَ اِلَّا اللّٰہُ وَنَشْھَدُ اَنَّ مُحَمَّدًا عَبْدُہٗ
وَرَسُوْلُہٗ ۔ عِبَادَ اللّٰہِ رَحِمَکُمُ اللّٰہُ ! اِنَّ اللّٰہَ یَاْمُرُ بِالْعَدْلِ وَالْاِحْسَانِ وَاِیْتَآءِ ذِی الْقُرْبٰی وَیَنْھٰی عَنِ الْفَحْشَآءِ وَالْمُنْکَرِ
وَالْبَغْیِ ۔ یَعِظُکُمْ لَعَلَّکُمْ تَذَکَّرُوْنَ ۔ اُذْکُرُوا اللّٰہَ یَذْکُرْکُمْ وَادْعُوْہُ یَسْتَجِبْ لَکُمْ وَلَذِکْرُ اللّٰہِ اَکْبَرُ ۔

*(Summary: Office Nashr-o-Isha'at, Translation: Incharge Telugu Desk)*